http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 24 అక్టోబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

- చైనాకు మోదీ చురకలు
- ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలి
- ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు
- వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి
- ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలి
- యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలి

# కషాయంలో టెన్షన్

- లక్షల పూర్తి..., ఏడు లక్షలు ఎలా...
- సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ అభయ్ పాటిల్ పెట్టిన టార్గెట్ కాషాయ నేతల్ని టెన్షన్ పెడుతుందా?
- బీజేపీ దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది
- తెలంగాణలో 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని టార్గెట్ పెట్టింది.
- హైకమాండ్ ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అవ్వడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది.



హైదరాబాద్

తెలంగాణ బీజేపీ నేతలకు మెంబర్‌షిప్ డ్రైవ్ భయం పట్టుకుందా..? మెంబర్‌షిప్ టార్గెట్ రీచ్ కాకుంటే తమ పోస్టులకు ఎసరు వచ్చే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన చెందుతున్నారా? సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ అభయ్ పాటిల్ పెట్టిన టార్గెట్ కాషాయ నేతల్ని టెన్షన్ పెడుతుందా? బీజేపీ దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదును చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణలో 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని టార్గెట్ పెట్టింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవడంతో పాటు, దాదాపు 37 లక్షల పైచిలుకు ఓట్లను సాధించి జోష్ మీదున్న రాష్ట్ర బీజేపీకి అధిష్టానం ఈ టార్గెట్ అప్పజెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను చూసి బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణకు భారీ స్థాయిలో టార్గెట్ ఫిక్స్ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్ర బీజేపీలో అనుకున్న స్థాయిలో - మిగతా3లో




## అన్ని రంగాల్లో వైఫల్యం.. అన్ని వర్గాల్లో ఆగ్రహం!

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- సకల జనులను ఈ కాంగ్రెస్ సర్కార్ దగా చేసింది
- ఉద్యోగులు.. నిరుద్యోగులు.. విద్యార్థులు.. రైతులు.. కార్మికులు.. మహిళలు సమాజంలోని ప్రతి సెక్షన్ ఆందోళన బాటలోనే ఉన్నారు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అన్ని వర్గాల్లోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుందన్నారు. సకల జనులను ఈ కాంగ్రెస్ సర్కార్ దగా చేసిందని ధ్వజమెత్తారు. ఉద్యోగులు.. నిరుద్యోగులు.. విద్యార్థులు.. రైతులు.. కార్మికులు.. మహిళలు - మిగతా3లో



## బ్రిక్స్‌లో చేరేందుకు 30 దేశాలు ఆసక్తి చూపుతున్నాయ్

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- కూటమి విస్తరణ కోసం ఎవరినిపడితే వారిని చేర్చుకోదల్చుకోలేదు
- సమర్థంగా పని చేయడాన్ని దృష్టిలో పెట్టుకొనే గ్రూప్ విస్తరణపై చర్చిస్తాం

## తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు

- కేటీఆర్ లీగల్ నోటీసుపై బండి సంజయ్ ఘాటు జవాబు
- రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా..
- మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా”



హైదరాబాద్

తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. “తాటాకు చప్పళ్లకు - మిగతా3లో

# జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారు

- ఫిరాయింపులు హైకమాండ్ నిర్ణయమే..
- టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- జీవన్ రెడ్డి విమర్శలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- ఫిరాయింపులు పార్టీ విధానానికి వ్యతిరేకమని, ఫిరాయించిన వారిపై వేటు వేయలన్న జీవన్ రెడ్డి
- ఆ వ్యాఖ్యలు జీవన్ రెడ్డి వ్యక్తిగతమన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- అందరితో చర్చించాకే ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్లు వెల్లడి





హైదరాబాద్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసమ్మతి నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంపై ఆయన స్పందించారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్నది హైకమాండ్ నిర్ణయమని తెలిపారు. దాని ప్రకారమే ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లదని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గంగారెడ్డి హత్యపై ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు. హత్య కేసులో విచారణ జరుగుతుందని.. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. - మిగతా3లో

# నిషేధిత జాబితాలోకి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

- రియాల్టీ రంగం తీవ్ర ఒక ఒత్తిడి ఎదుర్కొంటోంది
- ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకురావడంతో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలు నేలకూలుతున్నాయి.
- హెచ్‌ఎండీఏ అధికారులు ఈ లేఅవుట్లను “ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం” ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు




హైదరాబాద్


అవి హెచ్‌ఎండీఏ పరిధిలో లేఅవుట్లు.. ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకుంటే.. నిషేధిత జాబితాలోకి.. ఇందులో మీ ప్లాట్లు ఏమైనా ఉన్నాయో చూసుకోండి.. హైదరాబాదులోని రియాల్టీ రంగం తీవ్ర ఒక ఒత్తిడి ఎదుర్కొంటోంది. ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకురావడంతో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలు నేలకూలుతున్నాయి. అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లు రద్దవుతున్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలు నేలమట్టమవుతున్నాయి. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో వందలాది పంచాయతీలు ఉన్నాయి. వాటి పరిధిలో చాలావరకు లేఅవుట్లు ఉన్నాయి. అయితే వాటిని బ్లాక్ లిస్ట్ లో పెట్టారని వార్తలు వస్తున్నాయి. దీనిపై హైదరాబాద్ నగర వ్యాప్తంగా విస్తృతంగా చర్చ నడుస్తోంది. దీంతో లే అవుట్లు వేసిన యజమానులు.. వాటిని కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు.. హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ ఏర్పడక ముందే హైదరాబాద్ నగర్ - మిగతా3లో



## భారత్‌లోనే పోషకాహార లోపం

- 77 శాతం చిన్నారులకు పౌష్టికాహారం దూరమే
- మధ్య ప్రాంతాల్లో ఈ సమస్య భారత్‌లోనే ఎక్కువగా ఉంది
- 6-23 నెలల వయస్సు గల 77 శాతం మంది పిల్లలకు పౌష్టికాహారం అందట్లేదేఉఉ
- పిల్లలకు అందించే ఆహార నాణ్యతను అంచనా వేయడానికి కనీస ఆహార వైవిధ్యం స్కోర్‌ను ఉపయోగించాలి

## దూసుకొస్తున్న ‘దానా’ తుఫాన్



- ఓడరేవుల్లో రెండో ప్రమాద హెచ్చరికలు జారీ
- వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా
- గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం

# టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు

**కజాన్:** ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. "ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి" అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రెహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబార్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్సపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు.



**కొత్త దేశాలకు స్వాగతం**

బ్రిక్స్ భాగస్వా దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్నెస్‌బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్ధాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు.


# మహారాష్ట్ర ఎన్నికల్లో ..బీఆర్‌ఎస్?

**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి గులాబీ పార్టీ దూరమైంది. గులాబీ పార్టీ పోటీ చేయడం లేదన్న సంకేతాలు ఇవ్వడంతో మహారాష్ట్రకు చెందిన ఆ పార్టీ నేతలు మహారాష్ట్ర రాజ్యసమితి పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. మహారాష్ట్ర పరివర్తన్ ఫ్రంట్ పేరుతో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ఒక్కటిగా ఎన్నికల బరిలో ఉండాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి.జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఆ తర్వాత జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవటంతో ఇక జాతీయ రాజకీయాలపై ఏ మాత్రం ఫోకస్ పెట్టడం లేదని టాక్. మహారాష్ట్ర పై కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఆ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని ఏర్పాట్లు కూడా చేశారు. రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ప్రస్తావిస్తూ రైతు సంఘాలను ఏకతాటిపైకి తెచ్చారు.గతంలో గులాబీ పార్టీ మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు చేపట్టింది. నెల రోజుల పాటు జరిగిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దాదాపు 20 లక్షల మంది గులాబీ పార్టీలో చేరారు. ఆ తర్వాత తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైంది. మూడోసారి అధికారంలోకి వస్తామని భావించినా.. అధికారం దక్కపోవడంతో కేసీఆర్ జాతీయ రాజకీయాలవైపు చూడటం లేదట.దాదాపు ఏడాదిన్నర పాటు మహారాష్ట్ర రాజకీయాల్లో



హల్ చల్ చేసిన మహా గులాబీ నేతలు.. కేసీఆర్ నిర్ణయంతో ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి కేసీఆర్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై నిర్ణయం తీసుకుంటారని భావించినా వారికి నిరాశే ఎదురైంది. బీఆర్ఎస్ లో చేరిన ఎంతో మంది వివిధ పార్టీల నేతల్లో కొందరు ప్రధాన రాజకీయ పార్టీల్లో చేరిపోగా, మరికొందరు ఒకటిగా చేరి మహారాష్ట్ర రాజ్యసమితి పేరుతో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.అదే విధంగా మహా రాజకీయాల్లో రైతు సంఘాల పాత్ర కీలకం కావడంతో రైతు సంఘాల నేతలంతా మహారాష్ట్ర పరివర్తన్ ఫ్రంట్ పేరుతో ఒక్కటయ్యారు. ఫ్రంట్ లో కీలక పాత్ర పోషిస్తూనే 80 నియోజకవర్గాల్లో మహారాష్ట్ర రాజ్యసమితి అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండాలన్న లక్ష్యంగా అడుగులు వేస్తున్నారట.

## దూసుకొస్తున్న 'దానా' తుఫాన్..



దానా తుఫాన్ తీరం వైపు దూసుకొస్తున్నది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'దానా' తుఫాన్.. రేపటికి వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం గంటకు 15 కిలో మీటర్ల వేగంతో కదులుతున్న తుఫాన్.. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉందని, పూరీ-సాగర్ ద్వీపం మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తుఫాన్ తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. ప్రస్తుతానికి పారాదీప్ (ఒడిశా) కి 520 కిలో మీటర్లు.. సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 600 కిలో మీటర్లు, ఖేపుపరా (బంగ్లాదేశ్) కు 610 కిలో మీటర్ల దూరంలో దానా తుఫాన్ కొనసాగుతోంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని తీర ప్రాంతం వెంట బుధవారం మధ్యాహ్నం నుంచి గంటకు 80-100 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, రేపు రాత్రి నుంచి 100-110 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇదిలావుంటే విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రానికి చెందిన వాతావరణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తూర్పుమధ్య బంగాళాఖాతంలో 'దానా' తుఫాన్ కొనసాగుతుందని చెప్పారు. రాగల 24 గంటల్లో ఇది తీవ్ర తుఫాన్‌గా మారుతుందన్నారు. ఈ నెల 25న ఉదయం పూరీ-సాగర్ ఐలాండ్స్ మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తీరం దాటే ఆవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రధాన ఓడరేవుల్లో రెండో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తీరం వెంట బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు.

# ఫేక్ కాల్స్ కట్టడి కోసం చట్టం

**న్యూఢిల్లీ :** గత కొద్దిరోజులుగా అంతర్జాతీయ, దేశీయ విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఇటువంటి కాల్స్ రావడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ పరిణామం గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళనకరంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. విమానాల రాకపోకలకు సంబంధించి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టాలను మార్చడానికి సంబంధిత వర్గాలతో చర్చలు జరుపుతోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "సంఘవిద్రోహ శక్తులు చేసే పని వల్ల ప్రయాణికుల విలువైన సమయం వృధా అవుతోంది. వారికి సౌకర్యాలు కల్పించడం విమానయాన సంస్థలకు ఇబ్బందికరంగా మారుతోంది. అందువల్లే కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతోందని" రామానాయుడు వ్యాఖ్యానిం చారు. దేశ వ్యాప్తంగా పలు విమానశ్రాయాల నుంచి వందల కొద్ది విమానాలు అంతర్జాతీయంగా, జాతీయంగా రాకపో కలు సాగిస్తాయి. వీటిల్లో కొన్ని విమానాలకు పదుల సంఖ్య లో బాంబు హెచ్చరికలు వస్తున్నాయి. దీనివల్ల విమానయాన సంస్థలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అయితే ఈ బెదిరింపులు ఎవరు చేస్తున్నారు? అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే విషయాలను కనుక్కోవడం అధికారులకు తీరా ఇబ్బందిగా మారింది. అయితే ఇప్పటివరకు వచ్చిన బెదిరింపు కాల్స్ మొత్తం ఫేక్ అని తెలుస్తోంది. ఇదే విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. " విమానయాన శాఖకు కఠినమైన ప్రోటోకాల్ ఉంది. విమానాలకు బెదిరింపులు వచ్చినపుడు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ విధి విధానాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది.. విమానాల రాకపోకలకు ఆటంకం కలిగించి.. బూటకపు ఫోన్ కాల్స్ చేసే వ్యక్తులు భవిష్యత్తులో ఫ్లైట్ లలో జర్నీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించే నిర్ణయాన్ని తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని" రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.అక్టోబర్ 14 నుంచి ఇప్పటివరకు సుమారు 100 విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.. ఇప్పటికే కేంద్రమంత్రి సంబంధిత అధికారులతో ఈ వ్యవహారంపై చర్చలు జరిపారు. విమానయాన భద్రతా నిబంధనలను సవరించే అవకాశాన్ని ఆయన పరిశీలిస్తున్నారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించేందుకు పౌర విమానా శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు చర్చలు జరుపుతున్నారు. అయితే ఇది ఫేక్ కాల్స్ అయినప్పటికీ.. ప్రయాణికుల భద్రత, క్షణ విషయంలో రాజీ పడబోమని రామానాయుడు చెబుతున్నారు.. శనివారం 30కి పైగా అభిమానులకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చా. ఆదివారం కూడా మరో 24 విమానాలకు అలాంటి కాల్స్ వచ్చాయి. విస్తారా, ఆకాశ ఎయిర్, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలకు ఇటువంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి.

## పుష్ప సినిమా సీన్.. కానీ ఆయిల్ ట్యాంకర్‌లో..

**బిహార్ :** ఎర్రచందనం స్మగ్లింగ్ ప్రధాన కథాంశంగా తెరకెక్కిన చిత్రం పుష్ప. ఈ చిత్రంలో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేయడం కోసం హీరో వివిధ రకాల మార్గాలను ఎంచుకుంటాడు. పాల వ్యాన్‌లో ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేసే క్రమంలో పోలీసులు, అటవీ శాఖ అధికారుల కళ్లను సైతం హీరో పుష్ప కప్పుతాడు. అయితే దాదాపుగా ఇదే రీతిలో ఆయిల్ ట్యాంకర్‌లో లిక్కర్ స్మగ్లింగ్ చేస్తూ.. ఎక్సైజ్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయారీ స్మగ్లర్లు. ఈ ఘటన బుధవారం బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో చోటు చేసుకుంది. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన ఆయిల్ ట్యాంకర్‌లో భారీగా మందు బాటిళ్లు అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ముజఫర్‌పూర్‌లోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీని ఎక్సైజ్ శాఖ పోలీసులు చేపట్టారు. ఈ సందర్భంగా ట్యాంకర్‌లో ఆయిల్‌కు బదులు మద్యం బాటిళ్ల అట్ట పెట్టెలు భారీగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు కనుగోన్నారు. ఆ క్రమంలో డ్రైవర్‌తోపాటు మద్యం వ్యాపారీ ట్యాంకర్‌ను వదిలి పరారయ్యారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి.. ఆయిల్ ట్యాంకర్‌ను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ విజయ్ శేఖర్ దుబే వెల్లడించారు. అయితే స్వాధీనం చేసుకున్న మద్యం అరుణాచల్‌ప్రదేశ్‌లో తయారైందని తెలిపారు. అలాగే ఆయిల్ ట్యాంకర్ నాగాలాండ్ రిజిస్ట్రేషన్‌తో ఉందని చెప్పారు. ఇక ఈ మద్యం అక్రమ రవాణా చేస్తున్న స్థానిక వ్యాపారిని గుర్తించామన్నారు. అతడి అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. మద్యం బాటిళ్ల కోసం పెట్రోల్ ట్యాంకర్‌లో చిన్నపాటి కంపార్ట్‌మెంట్లను సైతం స్మగ్లర్లు ఏర్పాటు చేశారని వివరించారు.

## నకిలీ కోర్టు...



**గాంధీనగర్ :** నకిలీ ఐపీఎస్, నకిలీ ఇన్ స్పెక్టర్..ఇలా పలురకాల వార్తలను మీరు వినే ఉంటారు.. కానీ, గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో ఓ వ్యక్తి న్యాయమూర్తిగా నటిస్తూ నకిలీ కోర్టును నడుపుతున్నాడు.. ఒకటి రెండేళ్లు కాదు.. ఏకంగా ఐదేళ్లుగా ఇలానే నకిలీ కోర్టును నడుపుతున్నాడు. ఆ సమయంలో కోట్లాది విలువైన వివాదాస్పద భూములకు సంబంధించిన కేసులలో ఆదేశాలు జారీ చేశాడు. కేసుల పరిష్కారానికి ఖాతాదారుల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూళ్లు చేసేవాడు. ఇటీవల ఇతగాడి గుట్టురట్టు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ కోర్టునే నడిపిన వ్యక్తిపేరు మోరిస్ శామ్యూల్.ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కోర్టు తరహాలోనే ఐదేళ్లుగా మోరిస్ శామ్యూల్ కోర్టును నడుపుతూ ప్రజలను మోసం చేస్తూ వచ్చాడు. నకిలీ కోర్టులో మోరిస్ ప్రజల కేసులకు సంబంధించిన వాదనలు విని.. ఆపై ట్రిబ్యునల్ అధికారిగా ఉత్తర్వులు జారీ చేసేవాడు. ఈ సమయంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అతనితో అక్కడ నిలబడి ఉండేవారు. తద్వారా ప్రజలుసైతం ఇది నిజమైన కోర్టేనని నమ్మారు. ఈ విధంగా మోరిస్ సుమారు 11 కేసుల్లో అతనికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేశాడు.అహ్మదాబాద్ లోని భదర్ లోని సిటీ సివిల్, సెషన్స్ కోర్టు రిజిస్ట్రార్ హార్ధిక్ దేశాయ్ కారణంగా నకిలీ కోర్టు, నకిలీ న్యాయమూర్తి మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ మోసం బట్టబయలు అయింది. కరంజ్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిపై కేసు నమోదు చేశారు.2019లో ప్రభుత్వ భూమికి సంబంధించి తన క్లయింట్ కు అనుకూలంగా శ్యామూల్ ఉత్తర్వులు ఇచ్చాడు. ఆ తరువాత ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లో తన క్లయింట్ పేరును చేర్చాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ శామ్యూల్ మరొక న్యాయవాది ద్వారా సిటీ సివిల్ కోర్టులో అప్పీల్ చేశాడు. తాను జారీ చేసిన నకిలీ ఉత్తర్వులను కూడా ఈ పిటిషన్ కు జత చేశాడు. ఆ ఉత్తర్వులు నకిలీవని కోర్టు రిజిస్ట్రారు గుర్తించడంతో శామ్యూల్ బండారం బయటపడింది. మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

## బ్రిక్స్‌లో చేరేందుకు 30 దేశాలు ఆసక్తి చూపుతున్నాయ్

రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలు కొనసాగుతున్నాయి. సదస్సు రెండోరోజు ప్లీనరీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సదస్సులో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ.. బ్రిక్స్ కూటమిలో చేరడానికి 30 దేశాలు ఆసక్తిగా ఉన్నాయని చెప్పారు. అయితే కూటమి విస్తరణ కోసం ఎవరినిపడితే వారిని చేర్చుకోదల్చుకోలేదని, సమర్థంగా పని చేయడాన్ని దృష్టిలో పెట్టుకొనే గ్రూపు విస్తరణపై చర్చిస్తామని తెలిపారు.

అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధినేత జీ జిన్‌పింగ్, ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తదితర ప్రపంచ నేతలు ఆ వేదిక వద్దకు చేరుకున్నారు. రష్యాలోని కజాన్ నగరంలో బ్రిక్స్ సదస్సు జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిక్ సమ్మిట్ -2024 కోసం రష్యాకు వెళ్లారు. మోదీకి రష్యాలో ఘన స్వాగతం లభించింది. తాను బస చేస్తున్న హోటల్ కు చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు త్రివర్ణ పతాకాలతో సాదర స్వాగతం పలికారు. అక్కడే వారితో కొద్దిసేపు ఆయన సంభాషించారు. కాసేపటి తరువాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా అలింగనం చేసుకున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. అయితే, మోదీ, జిన్‌పింగ్ మధ్య అధికారికంగా ద్వైపాక్షిక భేటీ ఉంటుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేకరులకు ధ్రువీకరించారు.తూర్పు లడఖ్ లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) పై 2020 నుంచి కొనసాగుతున్న వివాదానికి స్వస్తి పలుకుతూ ఇరు దేశాల మధ్య తాజాగా ఓ ఒప్పందం కుదిరింది. చైనా రాయబారులు మంగళవారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం అమలుకు భారత్ తో కలిసి పనిచేస్తామని చైనా విదేశాంగ మంత్రి లిన్ జియాన్ పేర్కొన్నారు. దీంతో బ్రిక్స్ లో జరిగే ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ల అధికారిక ద్వైపాక్షిక భేటీలో తాజా ఒప్పందంపై చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.గతేడాది 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, జీ జిన్‌పింగ్ మధ్య చివరి భేటీ జరిగింది. దీనికి ముందు 2020 సంవత్సరంలో ఇద్దరు నేతలు జీ-20 సమ్మిట్ లో కలుసుకున్నారు. అయితే, జీ-20 సమ్మిట్ లో ఇద్దరు నేతల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక సమావేశం జరగలేదు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొంటున్న సమయంలో మోదీ, జీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగే అవకాశం ఉంది. అదే జరిగితే ఐదేళ్ల తరువాత అధికారికంగా ద్వైపాక్షిక సమావేశం జరిగినట్లవుతుంది.

## భారత్‌లోనే పోషకాహార లోపం



**న్యూఢిల్లీ:** డబ్ల్యూహెచ్‌ఓ సూచించినట్లుగా 6-23 నెలల వయస్సు గల 77 శాతం మంది పిల్లలకు(భారత్) పౌష్టికాహారం అందట్లేదని ఓ అధ్యయనం పేర్కొంది. దేశంలోని మధ్య ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని చెప్పింది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇది మరీ అధికంగా ఉందని చెప్పింది. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను అంచనా వేయడానికి కనీస ఆహార వైవిధ్యం స్కోర్‌ను ఉపయోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. తల్లిపాలు, గుడ్లు, చిక్కుళ్ళు, గింజలతో సహా పోషకాలు కలిగిన ఇతర ఆహార పదార్థాలు అందని వారిని అధ్యయనంలో చేర్చింది. 2019-21 నుండి జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే డేటాను విశ్లేషించడం ద్వారా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌తో పరిశోధకులు ఓ విషయాన్ని కనుగొన్నారు. దేశంలో కనీస ఆహార వైవిధ్య వైఫల్యం మొత్తం రేటు 87.4 శాతానికి పడిపోయిందని కనుగొన్నారు. 2005-06 డేటాను ఉపయోగించి ఈ గణాంకాలు చేశారు. భారత్లో పోషకాహార లోపం ఎక్కువగా (75 శాతం పైన) ఉందని నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియాలో ప్రచురితమైంది. ఈ బృందం 2019-21 నుంచి 2005-06 నుండి డేటాను పోల్చి చూసింది. ఇందులో పిల్లల ఆహార అలవాట్లను కూడా పరిశీలించింది. పోషకాహార లోపం ఉన్నప్పటికీ దేశీయంగా గుడ్ల వినియోగం బాగా పెరిగింది. ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3లో 5 శాతంగా ఉన్న వినియోగం ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5లో 17 శాతానికి పైగా పెరిగింది. అయితే చిక్కుళ్ళు, గింజల వినియోగం 2005-06లో దాదాపు 14 శాతం నుండి 17 శాతానికి(2019-21) పెరిగింది. విటమిన్ ఎ అధికంగా ఉండే పండ్లు, కూరగాయల వినియోగం 7.3 శాతం, మాంసాహారం వినియోగం 4 శాతం పెరిగింది. అయినప్పటికీ, తల్లిపాలు, పాల ఉత్పత్తుల వినియోగం ఎన్ఎఫ్‌హెచ్ఎస్-3లో 87, ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5లో 85 శాతం నుంచి వరుసగా 54, 52 శాతానికి పడిపోయింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు చొరవ తీసుకుని పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.

# అన్ని రంగాల్లో వైఫల్యం.. అన్ని వర్గాల్లో ఆగ్రహం!

**-మొదటిపేజీ తరువాయి**

సమాజంలోని ప్రతి సెక్షన్ ఆందోళన బాటలోనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.
ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంచడం ఏంటి..? ఇంత అన్యాయం ఎప్పుడైనా ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కనీసం కలిసి మాట్లాడటానికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా ఉద్యోగ సంఘాలను అవమానించడం భావ్యమా..? విన్నపాలు వినే తీరికకూడా లేదా ఈ ముఖ్యమంత్రికి..? అని నిలదీశారు.
కొత్త పీఆర్‌సీ వేసి ఆరు నెలల్లోనే సిఫారసులు అమలు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది వాస్తవం కాదా..? 11 నెలలు గడిచినా రెండో పీఆర్సీ నివేదికను ఎందుకు తెప్పించుకోలేదు..? సీపీఎస్ రద్దు చేసి.. ఓల్డ్ పెన్షన్ స్కీం తిరిగి తెస్తామని మాటిచ్చి.. ఇప్పుడు బెల్లం కొట్టిన రాయిలా కూర్చుంటే ఎట్లా..? తెలంగాణ ఉద్యమంలో.. స్వరాష్ట్ర ప్రగతిలో కీలక భూమిక పోషించిన ఉద్యోగ వర్గాల సమస్యలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం..! అని కేటీఆర్ మండిపడ్డారు.
నెలల తరబడి జీతాల్లేక చిరుద్యోగులు% కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది అల్లాడిపోతున్నారు..! ఆశాలు.. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలకు దిక్కుమొక్కు లేదు..! ఏఈవోల పనిభారం బాధ.. ఆవేదన వినకుండా వందల మందిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దుర్మార్గం..!



ఉద్యోగుల మీద కక్ష కట్టడం మంచిది కాదు.. వాళ్ల సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టండి..! అని కేటీఆర్ తెలిపారు.

**కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్**

హైదరాబాద్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కేటీఆర్ వాంగ్మూలాన్ని 30 నిమిషాల పాటు నమోదు చేసింది నాంపల్లి స్పెషల్ కోర్టు.
కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం..
సుదీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న నాకు కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం కలిగించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమిటి అని, వాటి గురించి వివరాలు చెప్పగలరా అని కేటీఆర్‌ను జడ్జి ప్రశ్నించారు. అయితే ఒక మహిళ పట్ల తనకున్న గౌరవం నేపథ్యంలో% కొండా సురేఖ సాటి మహిళ సమంతతో పాటు నాపై చేసిన అతినీచమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తిరిగి చెప్పడం ఇష్టం లేదని కేటీఆర్ అన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల తాలూకు పూర్తి రాతపూర్వక ఫిర్యాదును మీ ముందుంచానని కేటీఆర్ తెలిపారు. ఆమె వ్యాఖ్యలను నేరుగా నేను తన నోటితో చెప్పలేను అని కోర్టుకు విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఒక బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ కుట్రపూరితంగా తనపై అసత్యపూరిత వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్. బాధ్యత గల పదవిలో ఉన్న మహిళా మంత్రి నా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. సాక్షులు దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్.. 18 ఏండ్లుగా నాకు తెలుసు. కొండా సురేఖ వ్యాఖ్యలను టీవీలో చూసి వాళ్లు నాకు ఫోన్ చేసి చెప్పారు. సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి. నాతో పాటు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

# నిషేధిత జాబితాలోకి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

**-మొదటిపేజీ తరువాయి**

శివారులోని చాలా పంచాయతీలలో లేఅవుట్లు వేశారు. ఇందులో బాలాపూర్, కమ్మగూడ, మన్నెగూడ, ఆదిభట్ల, మంగళపల్లి, అబ్దుల్లా పూర్ మెట్, గుర్రం గూడ, నాదర్ గుల్, తుర్క యాంజిల్, వంటి గ్రామాలలో వందలాదిగా పంచాయతీ లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. అయితే వీటిని హెచ్ఎండిఏ ఏర్పడక ముందే ఏర్పాటు చేశారు. ఆపై విక్రయించారు కూడా. హెచ్ఎండిఏ తెరపైకి వచ్చిన తర్వాత ఈ లేఅవుట్లలో చాలా వరకు క్రమబద్ధీకరించారు. ఇందులో ఏకంగా భారీ భవంతులు నిర్మించారు. నగరం విస్తరించడంతో ఇవన్నీ కూడా అత్యంత విలువైనవిగా మారాయి. అయితే ఇందులో కొన్ని లేఅవుట్లను క్రమబద్ధీకరించలేదు. ఇందులో ప్లాట్లను కొనుగోలు చేసిన వారు గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో వారు కొనుగోలు చేసిన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని వార్తలు రావడంతో ఆందోళన చెందుతున్నారు. సామాజిక మధ్యమాలలో వీటిపై విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. కొనుగోడు దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. హెచ్ఎండీఏ అధికారులు ఈ లేఅవుట్లను "ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం" ప్రకారం నిషేధిత జాబితాలో చేర్చారు. సెక్షన్ 22 ఏ (1)(ఈ) కింద బ్లాక్ లిస్ట్ లో పెట్టామని అధికారులు పేర్కొన్నారు. ఈ జాబితాలో ఉన్న భూములు, లే అవుట్లను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయదు. పైగా ఆ సర్వే నెంబర్లలో ఆస్తిని ఎవరైనా కొనుగోలు చేసి.. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అధికారుల వద్దకు వస్తే అడ్డగించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అనధికారిక లే అవుట్లను.. వివాదాలు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే ఇలాంటి లేఅవుట్ల వల్ల భూవివాదాలు పెరిగిపోతుండడం.. కోర్టులలో కేసులు నడుస్తుండడం వల్ల ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భూముల యజమానులు భయపడిపోతున్నారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు కూడా అవకాశం లేకపోవడంతో వారంతా ఆందోళనలో కూరుకు పోయారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.




నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి
హైడ్రా స్పీడ్ తగ్గిందా? లేక తెర వెనుక పని చేసుకుంటూ పోతోందా? రెండు వారాలుగా హైదరాబాద్‌లో హైడ్రా ఎందుకు సైలెంట్ అయ్యింది? నగరంలో అక్రమ కట్టడాల మాటేంటి? ఇలా రకరకాల ప్రశ్నలు చాలా మందిని వెంటాడుతున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చింది హైడ్రా వ్యవస్థ. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ పేరుతో వచ్చింది. మొదట్లో యమ దూకుడు ప్రదర్శించింది. ఆ తర్వాత మెల్ల మెల్లగా సైలెంట్ అయిపోయింది. ఇందుకు కారణమేంటి?హైడ్రా తన చర్యలను వేగవంతం చేస్తోంది. ఇప్పటివరకు కూల్చిన వ్యర్థాలను తొలగించిన నిర్మాణదారుణలకు నోటీసులు ఇచ్చింది. రెండు నెలల కిందట అంటే ఆగస్టు 14న నిజాంపేట్ ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాలను మూడింటిని నేల కూల్చింది. హైడ్రా తన పని తాను చేసుకుపోయింది.వ్యర్థాల్లో ఉన్న ఐరన్‌ను తీసుకెళ్లారు. వ్యర్థాలను అక్కడే వదిలేసి సైలెంట్ అయ్యారు నిర్మాణదారులైన బిల్డర్లు. ఈ వ్యవహారంపై హైడ్రా దృష్టి పెట్టింది. కూల్చిన వ్యర్థాలను తొలగించాలంటూ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఎర్రకుంట చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగిస్తోంది హైడ్రా. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు నాలాలపై హైడ్రా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. రీసెంట్‌గా సిటీలో వర్షం పడినప్పుడు పలు ప్రాంతాలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. నాలాలను పరిశీలించారు.. వాటిలో చాలా వరకు చెత్త చెదారంతో మూసుకుపోయాయి. దానిపై అక్రమ షాపులు వెలిశాయి.అలాగే ట్రాఫిక్ జామ్ అవుతున్న ఏరియాల్లో ఫుట్‌పాత్‌లపై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించి, అక్రమ కట్టడాలు అడ్డుకోగలిగితే ఎలాంటి వరదలు వచ్చినా కొంతలో కొంత హైదరాబాద్ సేఫ్ అవుతుందని అంటున్నారు సామాన్యులు.

# జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారు

**-మొదటిపేజీ తరువాయి**

ఘటన జరిగిన వెంటనే జీవన్ రెడ్డితో మాట్లాడానని చెప్పారు. జీవన్ రెడ్డి ఆవేదనతో మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కొత్తగా వచ్చిన నాయకులు పాత నాయకులను కలుపుకోవాలని సూచించారు. జగిత్యాలలోనే కాదు ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు.

**నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చింది**

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ఇవాళ మరోసారి తన ఆవేదన వెల్లగక్కారు. కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి కోపం లేదని.. ఇది తనకు సొంతిళ్లు లాంటిదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని.. కానీ ఇప్పుడు తన అనుభవమే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఒక అశక్తుడిలా మారిపోయానని.. నాలుగు నెలలుగా అవమానాలకు గురవుతున్నానని బయటపెట్టారు. నేనూ కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు.
కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ విధానాలకు ఫిరాయింపులు వ్యతిరేకమని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిపై అనర్హత వేటు వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఫిరాయింపులు మంచిది కాదని హైకమాండ్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక దానిపై నిర్ణయం పార్టీ ఇష్టమేనని తెలిపారు. ఫిరాయింపులపై తన నిర్ణయం మాత్రం మారదని స్పష్టం చేశారు.
ఫిరాయింపుల కారణంగా బీఆర్ఎస్ ఎవరో.. కాంగ్రెస్ ఎవరో అర్థం కావడం లేదని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసలైన కాంగ్రెస్ నేతలు కూడా తాము కాంగ్రెస్సే అని




చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉందని తెలిపారు. ఎంఐఎంను మినహాయించినా కాంగ్రెస్ సుస్థిరంగానే ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కోరారు. పార్టీ ఫిరాయిస్తే సస్పెండ్ చేయాలని చట్టంలోనూ ఉందని గుర్తుచేశారు.

**మాదే అసలైన కాంగ్రెస్ కుటుంబం: సంజయ్‌కుమార్**

జగిత్యాలలో తమదే అసలైన కాంగ్రెస్ కుటుంబం అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇదే జీవన్ రెడ్డి ఎన్టీఆర్ మంత్రి వర్గం నుంచి బయటకు వచ్చేసి నాదెండ్ల భాస్కర్‌రావు మంత్రివర్గంలో చేరి ఇంకో పార్టీతో కలవలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో తనకు అవకాశాలు రాకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాల్సి వచ్చిందని సంజయ్‌కుమార్ తెలిపారు. తాను ఇంకా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని పేర్కొన్నారు. దానికి జీవన్ రెడ్డి పదే పదే పార్టీ ఫిరాయింపులు అని మాట్లాడటం సమంజసం కాదని సూచించారు. జీవన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడుతున్నారని విమర్శించారు.

## "తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు.

**-మొదటిపేజీ తరువాయి**

భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా" అంటూ స్ట్రాంగ్ ఆన్సర్ ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... తాటాకు చప్పళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు. ఆయన సుద్దపూస అనుకుంటున్నాడేమో.. ఆయన భాగోతం ప్రజలకు తెలుసు అంటూ అంటూ కేటీఆర్‌పై సెటైర్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసన్నారు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చానని.. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తానని వెల్లడించారు. " మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం... చట్టం, న్యాయం ప్రకారం కూడా ముందుకు వెళతాం" అని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం కేంద్రమంత్రి బండి సంజయ్ పత్రికా ప్రకటనను విడుదలచేశారు.

**కేటీఆర్ లీగల్ నోటీసు ఇదే..**

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు. బండి సంజయ్ కామెంట్స్ తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, ఫోన్ ట్యాపింగ్ చేశానని, కేసుల నుంచి తప్పించుకోవటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్యంగా కలిసిపోయానంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని మాజీ మంత్రి సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు విస్తృతంగా మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయబడ్డాయని దీని కారణంగా ప్రజలు తనను తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉందని కేటీఆర్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా డ్రగ్స్ ఆరోపణలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

## కషాయంలో టెన్షన్

**-మొదటిపేజీ తరువాయి**

ఎలాంటి యాక్టివిటీస్ లేకపోవడంతో హైకమాండ్ ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అవ్వడం రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది.బీజేపీ రాష్ట్ర నాయకత్వం మొదట్లో మెంబర్ షిప్ డ్రైవ్ ను ఉత్సాహంగానే ప్రారంభించింది. కానీ అనుకున్న స్థాయిలో మద్దతు లభించడం లేదనే చర్చ జరుగుతుంది. నేతల నుంచి పూర్తి స్థాయిలో సహకారం లేకపోవడంతో నేటికీ దాదాపు 23 లక్షల సభ్యత్వాలు మాత్రమే చేయించగలిగారు. తెలంగాణలో బీజేపీ చేపట్టిన సబ్యత్వ నమోదు డ్రైవ్ ద్వారా మొత్తం 25 లక్షల సభ్యత్వాలు నమోదైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత నెల 8న నుంచి ఈ మెంబర్‌షిప్ ప్రక్రియ ప్రారంభమైంది. వాస్తవానికి ఈ డ్రైవ్ ను సెప్టెంబర్ 2 నుంచే ప్రారంభించాలని పార్టీ భావించినా భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసింది. గత నెల 8న కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి దాన్ని ప్రారంభించారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 23 లక్షల వరకు సభ్యత్వాలు నమోదవ్వగా అందులో 16 లక్షలు నేరుగా మరో 7 లక్షలకు పైగా సభ్యత్వాలు మిస్డ్ కాల్ ద్వారా వచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సభ్యత్వ నమోదుకు కమలం పార్టీ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రభారీల పేరుతో ఇన్చార్జులను నియమించింది. అయినా సకాలంలో సగం లక్ష్యాన్ని కూడా రీచ్ కాకపోవడంతో అధిష్టానం గడువు పొడిగించింది. ఇప్పుడా గడువు కూడా నాలుగు రోజుల్లో ముగియనుంది. కాని సగం సభ్యత్వాలు కూడా కంప్లీట్ అవ్వకపోవడంపై పార్టీ హైకమాండ్ ఆగ్రహంగా ఉందంటున్నారు. తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. సభ్యత్వ నమోదు కంప్లీట్ అవ్వకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. మరో 15 రోజులు డెడ్ లైన్ విధించి వెళ్లారు. 15 రోజుల తర్వాత మరోసారి రివ్యూ నిర్వహిస్తానని, అప్పటి వరకు కంప్లీట్ అవ్వాలని స్పష్టంచేశారు. ఆ డెడ్ లైన్ ముగిసినా దాదాపు 20 లక్షల సభ్యత్వాలే చేయడంపై హైకమాండ్ సీరియస్‌గా ఉన్నట్టుగా తెలుస్తోంది. దీంతో ఈ గడువును మరోసారి పొడిగించారు. ఈనెల 24 వరకు కంప్లీట్ చేయాలని ఆదేశించారు. అంటే మరో 3 రోజులు మాత్రమే మిగులుంది.ఇంత తక్కువ సమయంలో ఇంకా 30 లక్షల సభ్యత్వాలు చేయడం సాధ్యమేనా..? అనే సందేహాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. ఆ క్రమంలో తొలుత నిమమించిన ఇన్చార్జులకు అదనంగా తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పార్టీలో కీలక నేతలకు మెంబర్‌షిప్ బాధ్యతలు అప్పగించారు. కానీ అందులో కొందరు ఇన్చార్జులుపట్టించుకోకపోవడం, పట్టించుకున్నా రాష్ట్ర నాయకత్వం వారి మాట వినకపోవడం, నేతల మధ్య సమన్వయ లోపాలు, రోజు ఏదోక పంచాయితీతో రచ్చచేయడం వంటి అంశాలు సభ్యత్వ నమోదుకు అడ్డంకులయ్యాయని తెలుస్తోంది.అందుకే వారిని తొలగించి కొత్త సమస్యను తెచ్చిపెట్టుకోవడం కన్న పాత కమిటీని అలాగే కొనసాగించి అదనంగా కీలక నేతలకు సభ్యత్వ నమోదుపై సమీక్షలు చేపట్టాలని ఆయ జిల్లాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఇన్చార్జులను అసంతృప్తికి గురిచేస్తే పార్టీకి డ్యామేజ్ అవుతుందన్న ఉద్దేశ్యంతో సభ్యత్వ నమోదుపై రివ్యూ బాధ్యతలు ఇతరులకు కేటాయించారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన టార్గెట్ ను రీచ్ అయ్యేందుకు స్టేట్ నాయకత్వం చేస్తున్న కసరత్తు ఫలిస్తుందా.? అంతర్గత కుమ్ములాటలతో సభ్యత్వ నమోదులో విఫలమవుతారా? ప్రభారీలుగా పిలుచుకునే ఇన్చార్జులతో పాటు అదనంగా సభ్యత్వ నమోదు సమీక్షల పేరిట జిల్లాల బాధ్యతలు అప్పగించిన నేతలు రోజుల వ్యవధిలో 30 లక్షల టార్గెట్ ను రీచ్ అవుతారా..? లేదా..? అనేది అటుంచుతే సభ్యత్వ నమోదు ఇంచార్జీగా వున్న అభయ్ పాటిల్ మాత్రం రాష్ట్ర నేతల తీరుపై గుర్రుగా వున్నారంటున్నారు. ఇప్పటికే ఆయన పలుమార్లు నేతలకు సభ్యత్వ నమోదుపై సీరియస్ గా సూచనలు చేసి వున్నారు. మరి రాష్ట్ర నేతలు తమ ఇచ్చిన భాద్యతలను సక్రమంగా నిర్వహించి, టార్గెట్ రీచ్ అయ్యి అభయ్ పాటిల్ దగ్గర మార్కులు కొట్టేస్తారా ? లేక ఆయన ఆగ్రహానికి గురవుతారా? అనేది చూడాలి

## నాగార్జున పరువునష్టం దావా...

## కోర్టులో కొండా సురేఖ రిప్లై దాఖలు

**కొండా సురేఖ తరఫున రిప్లై దాఖలు చేసిన న్యాయవాది గుర్మీత్ సింగ్**

**తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసిన కోర్టు**

**ఇదివరకే నాగార్జున సహా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు**



సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాకు సంబంధించి మంత్రి కొండా సురేఖ నాంపల్లి ప్రత్యేక కోర్టులో రిప్లై ఫైల్ చేశారు. నాగచైతన్య, సమంత విడాకుల విషయంలో నాగార్జునపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. నాగార్జున సహా సాక్షుల వాంగ్మూలాన్ని కోర్టు ఇదివరకే నమోదు చేసింది. ఈ క్రమంలో తాజాగా, మంత్రి రిప్లైని ఫైల్ చేశారు. మంత్రి తరఫున ప్రముఖ న్యాయవాది గుర్మీత్ సింగ్ కోర్టులో సమాధానాన్ని ఫైల్ చేశారు. అనంతరం కోర్టు తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. నాగార్జునపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపాయి. ఆమె వ్యాఖ్యలను టాలీవుడ్ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు.

# సంపాదకీయం

## మరో ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరవాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భ వించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించుటలో విఫల మగుటచే దానికి ప్రత్యామ్నా యంగా 1945లో ఐక్యరాజ్య సమితి స్థాపించ బడింది. ప్రతి సభ్య దేశమూ ఐ.రా.స. సాధారణ సభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐ.రా.స. చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐ.రా.స. సభ్యత్వం రావాలంటే ఐ.రా.స. భద్రతా సభ ఆమోదంపై, ఐ.రా.స. సాధారణ సభ తీర్మానం జరగాలి. నియమాల ప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హత కలిగి ఉంటాయి. కాని ఐ.రా.స. ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్య దేశాలకు (బెలారస్, భారత దేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు. అంతే కాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటివిడియో కన్వెన్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్న దేశాలు కూడా, మరి కొన్ని ఐ.రా.స. సభ్య దేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐ.రా.స. సభ్యత్వం కలిగి లేవు. 1945లో ఐ.రా.స. ఏర్పడినప్పుడు 51మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49 దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదా వారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమిం చింది. ఉదాహరణకు సోవియట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది. ప్రస్తుతము 193 దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో ప్రధానంగా 6 అంగాలు ఉన్నాయి. సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా, భద్రతా మండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్ళ కోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. అవి: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుట్టెర్స్. ఐక్యరాజ్య సమితి స్థాపించబడిన అక్టోబరు 24వ తేదీని ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పాటిస్తారు. రెండవ ప్రపంచ యుద్ధం జరుగు తున్న సమయంలోనే 1941 ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు థియోడార్ రూజ్‌వెల్ట్ , బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ అట్లాంటిక్ సముద్రంలో ఒక ఓడలో సమావే శమై కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అట్లాంటిక్ ఛార్టర్ అంటారు. ప్రాదేశిక సమగ్రత కాపాడడం, యుద్ధభయాన్ని తొలగించడం, శాంతిని నెలకొల్పడం, నిరాయుధీ కరణ వంటి ఎనిమిది అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ ఒప్పందమే తరువాత ఐక్య రాజ్య సమితి సిద్ధాంతాలకు మౌలిక సూత్రాలుగా గుర్తింపు పొందినది. తరువాత 1944లో వాషింగ్టన్ లోని డంబార్టన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఐ.రా.స. ప్రకటన పత్రం ముసాయిదాను తయారు చేశారు. 1945 ఫిబ్రవరిలో యాల్టా సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా నేతలు ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని తీర్మానం చేశారు. శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో 1945 ఏప్రిల్ 25నుండి జూన్ 26 వరకు జరిగిన అంతర్జాతీయ సమా వేశంలో 51 దేశాల ప్రతినిధులు పాల్గొని ఐక్య రాజ్య సమితి ఛార్టర్‌పై సంతకాలు చేశారు. 1945 అక్టోబరు 24న న్యూయార్క్ నగరంలో ఐక్య రాజ్య సమితి లాంఛనంగా ప్రారంభమైంది. యుద్ధాలు జరగకుండా చూడటం, అంతర్జాతీయ తగాదాలను శాంతి యుతంగా పరిష్కరించడం, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించేటట్లు చేయడం, సాంఘిక అభివృద్ధి సాధించి, మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని తొలిసారి ప్రవేశ పెట్టాడు. ఐరాస పతాకాన్ని 1947 అక్టోబరు 20న ఆమోదించారు. ఈ పతాకం లేత నీలం, తెలుపు రంగుల్లో ఉంటుంది. పతాకం మధ్యలో ఐరాస చిహ్నా మైన ప్రపంచ పటం రెండు ఆలివ్ కొమ్మల మధ్య ఉంటుంది. ఆలివ్ కొమ్మలు శాంతికి చిహ్నం. ఐరాసకు ఆరు అధికారిక భాషలున్నాయి అవి చైనీస్, ఇంగ్లిష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్. ఐక్యరాజ్య సమితికి 6 ప్రధానాంగాలు ఉన్నాయి... సర్వ ప్రతినిధి సభ: సభలో సభ్యదేశాలన్నింటికీ ప్రాతినిధ్యం ఉంటుంది. ప్రతి దేశానికి సమానంగా ఒక్క ఓటు ఉంటుంది. సమావేశాలకు ప్రతి సభ్యదేశం గరిష్ఠంగా 5 గురు సభ్యులను పంపవచ్చు. ఈ సభ సంవత్సరానికి ఒక పర్యాయం, సాధారణంగా సెప్టెంబరు మాసంలో, సమావేశ మౌతుంది. భద్రతా మండలి: సమితి ప్రారంభమయ్యేనాటికి ఇందులో సభ్యదేశాల సంఖ్య 11. ప్రస్తుతం 15 సభ్యదేశాలు ఉన్నాయి. అందులో 5 శాశ్వత సభ్యదేశాలు కాగా 10 రెండేళ్ళ కాలవ్యవధి కొరకు ఎన్నిక కాబడు తాత్కాలిక సభ్యదేశాలు. అమెరికా, రష్యా, ఇంగ్లాండు, చైనా, ఫ్రాన్సులు ఇందులో శాశ్వత సభ్యదేశాలు. ఈ శాశ్వత సభ్యదేశాలకు వీటో అధికారం కూడా ఉంది. సచివాలయం: ఇది ఐ.రా.స. వ్యవహారాలు నిర్వహించే కార్యనిర్వాహక విభాగం. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. ఇందులో పది వేలకు పైగా ఉద్యోగులు పనిచేస్తారు. సచివాలయానికి ప్రధానాధికారిని సెక్రటరీ జనరల్ అంటారు. ధర్మకర్తృత్వ మండలి: కొన్ని పాశ్చాత్య దేశాల వలస పాలన క్రింద కొనసాగిన భూభాగాల ప్రయోజనాలను కాపాడడం ఈ మండలి లక్ష్యం. ఇక్కడి ప్రజలను స్వీయ ప్రతిపత్తికి లేదా స్వయం పాలనకు లేదా స్వాతంత్ర్యానికి సిద్ధం చేయడం ఈ మండలి బాధ్యత. ఆర్థిక, సాంఘిక మండలి: ఇది సాధారణ సభ అధ్వర్యంలో పనిచేస్తుంది. ఇందులో 54 మంది సభ్యులుంటారు. ప్రజల జీవన స్థాయిని మెరుగు పరచడం, విద్య, సాంస్కృతిక, ఆరోగ్య రంగాలలో అంతర్జాతీయ సహకారానికి కృషి చేయడం, మానవ హక్కులను సమర్థించడం వంటివి ఈ మండలి ఆశయాలు.అంతర్జాతీయ న్యాయస్థానం: ఇది "ప్రపంచ న్యాయస్థానం"గా పిలువ బడుతుంది. ఐక్యరాజ్య సమితి యొక్క ప్రాథమిక తీర్పులను ప్రకటించే అంగము. దీని కేంద్రం నెదర్లాండ్ లోని హేగ్ నగరంలోగల, శాంతి సౌధంలో యున్నది. అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవిని నలుగురు భారతీయులు చేపట్టారు. 1.బెనగళ్ నరసింగరావు, 2. కె.నాగేంద్రసింగ్, రఘునందన్ స్వరూప్ పాఠక్, 4. దల్వీర్ భండారీ (ప్రస్తుతం కొనసాగుతున్నారు.) ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు...ఆహార , వ్యవసాయ సంస్థబీ అంతర్జాతీయ కార్మిక సంస్థబీ ప్రపంచ ఆరోగ్య సంస్థబీ ఐక్యరాజ్య సమితి శరణార్థుల హైకమిషనర్‌బీ విశ్వ తపాలా సంఘం - యూనివర్సల్ పోస్టల్ యూనియన్‌బీ ప్రపంచ వాతావరణ సంస్థబీ అంతర్జాతీయ అణుశక్తి సంస్థబీ ఐక్య రాజ్య సమితి వాణిజ్య అభివృద్ధి సదస్సుబీ అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్‌బీ అంతర్జాతీయ పునర్వ్యవస్థీకరణ, అభివృద్ధి బ్యాంకు లేదా ప్రపంచ బ్యాంకుబీ అంతర్జాతీయ ద్రవ్య నిధి - ఐ.ఎమ్.ఎఫ్. ఉన్నాయి. ఐక్యరాజ్య సమితి స్థాపించిన నాటి నుండి నేటి వరకు 79 సంవత్సరాల కాలంలో ప్రపంచ శాంతికి దోహదం చేసే ఎన్నో కార్యకలాపాలను నిర్వహించింది.

# సేవానిరతికి ప్రతిరూపం లక్ష్మీసెహగల్

కెప్టెన్ లక్ష్మీ సెహగల్ (అక్టోబర్ 24, 1914... జూలై 23, 2012) ప్రముఖ సంఘ సేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు. ఆమె భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ. ఆమె తండ్రి స్వామినాథన్ మద్రాసులో ప్రముఖ న్యాయవాది. ఆమె బ్రిటిష్ ఇండియాలోని మలబార్, మద్రాస్ ప్రెసిడెన్సీలో 1914 అక్టోబర్ 24న జన్మించారు. ఆమె తండ్రి స్వామి నాథన్, తల్లి అమ్ముకుట్టి/ అమ్ము. తల్లి ఎ.వి.అమ్ము కుట్టి సామాజిక సేవా కార్యకర్త. చిన్నతనం లోనే సెహగల్ విదేశీ వస్తు బహిష్కరణ, మద్య నిషేధం వంటి జాతీయ పోరా టాలలో పాల్గొన్నారు. 1938 లో మద్రాసు వైద్య కళాశాలలో ఎం.బి., బి.ఎస్. గైనకాలజీ పూర్తయిన తరువాత 1940లో సింగపూర్ వెళ్లడానికి ముందు చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా పని చేశారు. అక్కడ భారతీయ నిరుపేదల వాడలో వైద్యశాల స్థాపించి, స్థానికంగా ఉన్న భారతీయ కార్మికులకు సేవలందించారు. అక్కడ ఆమె ఉన్న సమయంలో, భారత జాతీయ సైన్యం సభ్యులను కలిసే అవకాశం లభించింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్ర పోషించడం ప్రారంభించారు. ఆమె 1941లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయ యోధుడు రాష్ బెహారీ బోస్ ఏర్పాటు చేసిన ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌లో చేరారు. 1943లో సుభాష్ చంద్రబోస్ సింగపూర్ వచ్చినప్పుడు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ఒక మహిళా రెజిమెంట్ ప్రారంభిం చడం గురించి మాట్లాడారు. ఆ సమయంలో లక్ష్మీ సెహగల్ సుభాష్ తో సమావేశ మయ్యారు. నేతాజీ నుండి 'రాణి ఆఫ్ ఝాన్సీ' రెజిమెంట్‌ను స్థాపించడానికి ఆదేశాన్ని పొందారు. ఆయన స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆధ్వర్యంలోని ఝాన్సీ రెజిమెంట్ కు



ప్రాతినిధ్యం వహించారు. అలా ఆమె కెప్టెన్ లక్ష్మిగా మారి సేవలు అందించారు. డాక్టర్‌గా వైద్య సేవలు కూడా అంద జేశారు. ఆమెను 1945 లో బ్రిటిష్ సైన్యం అరెస్టు చేసింది. 1946 వరకు బర్మాలో ఉంచింది. ఆ తర్వాత ఆమెను ఇండియన్ నేషనల్ ఆర్మీ ట్రయల్స్ జరుగుతున్న సమయం లోనే ఇండియాకు పంపించారు. లక్ష్మీ సెహగల్ 1947లో లాహెూర్ కు చెందిన కర్నల్ ప్రేమ్ కుమార్ సెహగల్ ను లాహెూర్‌లో వివాహం చేసుకొని కాన్పూర్ లో స్థిరపడి కాన్పూర్ ప్రజలకు వైద్య సేవలం దించారు. స్వాతంత్ర్యా నంతరం ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోషియేషన్ (ఐద్వా) ఉపాధ్యక్షు రాలిగా వివిధ స్థాయిలలో సమాజ సేవకు అంకిత మయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1971లో లక్ష్మీ సెహగల్ కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)... సిపిఎంలో చేరిన ఆమె జీవితాంతం వరకు క్రియాశీలక సభ్యురాలిగా కొనసాగారు. 1971లో, సీపీఎం పక్షాన లక్ష్మీ సెహగల్ రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో, ఆమె బంగ్లాదేశ్ నుండి భారత దేశానికి వచ్చిన శరణార్థుల సంరక్షణలో సహాయ పడ్డారు.1981లో ఏర్పాటైన ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాప కుల్లో ఆమె కూడా ఒకరు. అక్టోబరు శ్రీ984లో, శ్రీమతి ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో నగరంలో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగినప్పుడు, ఆమె సిక్కు కుటుంబాలకు రక్షణగా నిలిచారు. తన ఆసుపత్రి సమీపంలో ఉన్న దుకాణాలకు, దుకాణదారులకు హాని జరగనివ్వలేదు. 1984 లో, గ్యాస్ విషాదం తర్వాత ఆమె వైద్య బృందంతో భోపాల్‌కు వెళ్లి సేవలు అందించారు. 1998లో ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం ప్రదానం చేయబడింది. 2002 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఎపిజె అబ్దుల్ కలాంకు వ్యతి రేకంగా వామపక్షాల మద్దతుతో వామపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే కలాం ఎన్నికల్లో విజయం సాధించారు. సామ్యవాదం, సామ్రాజ్య వాద వ్యతిరేకత, సమానత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి ఆదర్శాలకు ఆమె జీవితాంతం కట్టుబడి ఉన్నారు. 97 సంవత్సరాల వయసులో లక్ష్మీ సెహగల్ 2012, జూలై 23న కాన్పూర్‌లో మరణించారు. ఆమె మృతదేహాన్ని కాన్పూర్ మెడికల్ కాలేజీకి దానం చేశారు.

# జర్నలిస్టులకు ఆదర్శం జిఎస్

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్దత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసి యేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిపిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు. 'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రీకా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం - 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు. 1956 జూన్ నుండి - 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963-64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964-1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూని యన్ ప్రధాన కార్యదర్శిగా, 1980-1981 అధ్యక్షులుగా, 1980-81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975-78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976-78) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం - సలహా సంఘ సభ్యత్వం - 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం - 1999-2001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం- డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్కైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. దివంగత పాత్రికేయ దిగ్గజం వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.

# మహా ఎన్నికల పర్వం

దేశంలో అసెంబ్లీ స్థానాల సంఖ్యాపరంగా రెండో అతిపెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో ఎన్నికల పర్వానికి తెరలేచింది. 403 శాసన సభాస్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ తర్వాత 288 స్థానాలతో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. దీంతో మహారాష్ట్ర ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనికి తోడు రెండు ప్రధాన కూటముల మధ్య ఈ మహా యుద్ధం జరగనుండడం విశేషం. మహారాష్ట్ర ఎన్నికల పోరు ఈ ఏడాది అత్యంత ఉత్కంఠగా సాగనుంది. రాష్ట్ర రాజకీయాలు గత 5 సంవత్సరాలలో చాలా గందరగోళాన్ని చవిచూశాయి. మిత్రపక్షాలు రాజకీయ శత్రువులుగా మారడం, మధ్యలో విడిపోయిన పార్టీలు మారిన అధికార సమీకరణాలకు దారితీస్తున్నాయి. అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడిలకు ఈ ఎన్నికలు కీలకం. శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలకు ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి. బీజేపీ, శివసేన, ఎన్సీపీ, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ (శరద్ చంద్ర పవార్), కాంగ్రెస్‌కు ఇది అగ్ని పరీక్షే. చీలిక రాజకీయాలకు, మరాఠా కోటా రిజర్వేషన్ల అంశానికి, ప్రతిపక్ష పోరాటానికి ఈ ఎన్నికలు పరీక్షగా నిలవనున్నాయి. మహారాష్ట్ర రాజకీయాల్లో గడిచిన ఐదేళ్లలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా, దశాబ్దాలుగా తమ పార్టీల్లో ఏకఛత్రాధిపత్యం వహించిన పవార్, ఠాక్రే కుటుంబాలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. పార్టీలను చీల్చి శివసేన, ఎన్సీపీల అధికారిక హోదాను దక్కించుకున్న ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లకూ కీలకంగా నిలవనున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన ఎన్నికలకు ముందు పొత్తు పెట్టుకున్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీకి 105, శివసేనకు 56 సీట్లు దక్కాయి. ఎన్సీపీ 44, కాంగ్రెస్ 54 సీట్లలో గెలిచాయి. ముఖ్యమంత్రి పదవి విషయంలో విభేదాలు తలెత్తడం వల్ల సిద్ధాంతపరంగా తన బద్ధ శత్రువులైన కాంగ్రెస్, ఎన్సీపీతో శివసేన జట్టు కట్టింది. ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత 2022లో శివసేన నేత ఏక్‌నాథ్ షిండే అనూహ్యంగా పార్టీని చీల్చి బీజేపీతో జట్టు కట్టారు. కాషాయ పార్టీ మద్దతుతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మరుసటి ఏడాది ఎన్సీపీలోనూ చీలిక వచ్చింది. శరద్ పవార్‌తో విభేదించి అజిత్ పవార్ మహాయుతి కూటమిలో 40 మంది ఎమ్మెల్యేలతో చేరారు. ఉపముఖ్యమంత్రి అయ్యారు. అందువల్ల మహాకూటమి బలం ప్రస్తుతం 162 కాగా, మహావికాస్ అఘాడీ కూటమికి 105 సీట్ల బలం ఉంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతుతో తమవే అసలైన శివసేన, ఎన్సీపీ అని శిందే, అజిత్ పవార్ అసెంబ్లీలో నిరూపించుకున్నా, ప్రజా కోర్టులో ఎవరికి మద్దతుందనేది ఇప్పుడు తేలనుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు బీజేపీ, శివసేన, ఎన్సీపీ ఆధ్వర్యంలోని మహాయుతి, శివసేన (ఉద్ధవ్), కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) ఆధ్వర్యంలోని మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) మధ్యే సాగనున్నాయి. రెండు కూటములు ఇంకా సీట్ల సర్దుబాటుపై నిర్ణయం తీసుకోలేదు. ఇరు కూటముల మధ్య రాజకీయ మైత్రి సంఖ్యా బలాబలాలు రాజకీయ, ప్రాంతీయ, సామా జిక సమీకరణాలు, వంటివి అత్యంత ఆసక్తిగా మారా యి. ఎన్సీపీ, శివసేనల్లో ఏర్పడిన చీలిక కారణంగా అరడజను మందికిపైగా కీలక నేతల భిన్నమైన రాజకీయాలు, మరాఠా కోటా ప్రకంపనలు, పార్లమెంటు ఎన్నికల్లో పుంజుకుని దూకుడు మీదున్న విపక్షం, గత ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలు వంటివి ప్రస్తుత ఎన్నికలను శాసించనున్నాయి. 2022లో చీలిపోయిన శివసేన, ఏడాది కిందట ముక్కలైన ఎన్సీపీలు చెరో కూటమి లో ఉన్నాయి. ఇప్పుడు ఆయా చీలిక పార్టీల బలాబలాలు తాజా ఎన్నికలతో తేలిపోతున్నాయి. ఈ ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 48 స్థానాలకు గాను మహాయుతి 17 స్థానాలకే పరిమితం కాగా, ఎంవీఏ మాత్రం 30 స్థానాలు దక్కించుకుని సత్తా చాటింది. ఈ పరిణామం సహజంగానే బీజేపీ నేతృత్వంలోని కూటమిని కలవరపెడు తోంది. లోక్‌సభ ఫలితాలు ఎంవీఏకి అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ మహాయుతిని ఓడించగలననే ఆశ, విశ్వాసాన్ని అందించాయి. కానీ హర్యానా ఎన్నికల ప్రకారం, లోక్ సభ విజయం రాష్ట్ర ఎన్నికల్లో విజయం గ్యారెంటీ కాదు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు అన్ని వర్గాలను తమవైపు తిప్పుకునే పనిలో పడింది. ఇది హర్యానా బీజేపీ విజయగాథను ప్రతిబింబించగలదా?

# బకాయిలు చెల్లించక పేద విద్యార్థులు చదువులకు దూరం

### ఏఐఎస్ఎఫ్ నాయకులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు కళాశాల చదువులకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్ విమర్శించారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద కళాశాల విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ముందుగా వనపర్తి కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలు రూ. 7600 కోట్లు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన ధర్నా సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐటీయూసీ నేతలు శ్రీరామ్, గోపాలకృష్ణ మాట్లాడారు. పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల పైన ఆధారపడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. పాసైన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వటం లేదన్నారు. ఇటీవల 1560 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ పద్ధతినే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఇది సరికాదన్నారు. వెంటనే బకాయిలు చెల్లించకుంటే విద్యార్థులకు సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో




ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు అరవింద్, భాను ప్రకాష్, చరణ్, గణేష్, జస్వంత్, బన్నీ, శివ యాదవ్, శివ ,భాను తదితరులు పాల్గొన్నారు.

# టు లెట్....! టూ మచ్....!!





### అపార్ట్మెంట్ కల్చర్ తో ఆగమవుతున్న అద్దెలు.
### ఉమ్మడి కుటుంబాలకు మంగళం
### ఉంటున్న కుటుంబాల్లో ఉంగళం
### ఉమ్మడి జిల్లాలో నేటి పరిస్థితిని ఉద్దేశించి.




**అగ్నిధారన్యూస్, వనపర్తిజిల్లా:** పల్లెలే పట్టుకొమ్మలుగా విరిసిల్లే రోజుల్లో నగరాలలో ఉన్న జీవన%శీ% సౌకర్యవంతంగా ఉండేది, సుఖ జీవనానికి అలవాటు పడ్డ ప్రజలు వలసవాదులుగా మారి వారి స్థాయికి తగ్గ నగరాలను ఎంచుకొని జీవనం సాగించేవారు. ఆ రోజుల్లో హౌసింగ్ ఇండస్ట్రీ బాగా అభివృద్ధి చెందింది. మండల, తాలూకా,జిల్లా కేంద్రాలుగా పట్టణీకరణ జరిగి వలసవాదులకు, హౌసింగ్ యజమానులకు సౌకర్యవంతంగా ఆర్థికంగా సాఫీగా కొనసాగేది కానీ, నేడు భిన్నంగా పట్టణీకరణ విధానంలో సమస్యలు మొదలయ్యాయి, కేవలం మహానగరాలకు మాత్రమే వలసలు పెరిగాయి, ప్రజల కోరికలు కూడా అప్పటికి ఇప్పటికీ చాలా భిన్నంగా ఉన్నాయి అప్పుడు అవసరానికి తగ్గట్టుగా జీవన విధానం కొనసాగించేవారు, నేడు హోదాలు, తోటి వారితో పోటీ తత్వాలు పెరిగాయి విద్య పరంగా కూడా ప్రజల్లో ఒక అలజడి మొదలైందని చెప్పవచ్చు కరణాలు ఏవైనా మహా నగరాలకు వలసలు పెరిగి,మండల, తాలూకా, జిల్లా కేంద్రాల్లో వలసలు తగ్గాయని చెప్పవచ్చు, ఈ కారణంగా వీధి వీధిలో విచ్చలవిడిగా అద్దె ఇల్లు ఖాళీగా ఉన్నట్టు టూలేట్ బోర్డులు కనిపిస్తుంటాయి, ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు లక్ష్యంగా, ఇంటి నిర్మాణాలు చేపడుతూ అప్పు చేసి అయినా సరే అద్దెకు ఇవ్వడానికి ఒక పోర్షన్ను నిర్మించుకుంటున్నారు. వీలైతే కాస్త కాసులు ఎక్కువగా ఉన్నవారు రెండు మూడు ఇల్లు నిర్మించి అద్దెకుఇవ్వడం ముల్లంగా వారికి నెలవారీగా ఆర్థిక ఆదాయాన్ని పొందుతారు, కానీ ఇప్పటి పరిస్థితుల్లో అద్దెకు వచ్చేవారు లేక ఖాళీగా ఉండడం చేత వారి నెలవారి ఆదాయం తగ్గి జీవనానికి ఇబ్బంది అవుతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు బ్యాంకు ఇ ఏం ఐ చెల్లించలేక తమ ఇంటిని బ్యాంకు వారు సీజ్ చేస్తామని నోటీసులు ఇస్తున్నారని ఆందోళనకు గురవుతున్నారు. మెట్రోపాలిటన్ సిటీ లాంటి వాటిలో యాజమాన్లకి (కిరాయి)దారులకు మధ్య కొన్ని స్వచ్ఛంద సంస్థలు, కొంతమంది వ్యక్తులు మధ్యవర్తిత్వం వహించి వారి వారికి తగ్గ కిరాయి ఇళ్లను సమకూర్చి యాజమాన్యులకు ఇటు ( కిరాయి)దారులకు సమస్యలు లేకుండా లాభదాయకంగా ఉంటారు,కానీ చిన్న చిన్న పట్టణాల్లో అలాంటి సౌకర్యవంతమైన సంస్థలు, లేకపోవడం వలన వలసవాదులు కొత్తవారు కావడం, వారికి అద్దె ఇవ్వడానికి ఇంటి యజమానులు భయపడుతూ ఇవ్వకపోవడం కూడా జరుగుతుంది. పాలమూరు ఉమ్మడి జిల్లాలో గత ప్రభుత్వము కొత్తగా కొన్ని మండల కేంద్రాలను, మున్సిపాలిటీలను, ఏర్పాటు చేసినప్పటికీ, హౌసింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందలేదని, నిర్మాణాలకు తగ్గట్టుగా, జనాభా లేకపోవడం ఉన్న జనాభా కు ఉపాధి లేకపోవడం, జిల్లా కేంద్రాలలో, రియల్ వ్యాపారులు వారి వ్యాపారంలో అధిక లాభాలు గణించడానికి అపార్ట్మెంట్ కల్చర్ను తీసుకురావడం ములంగా అద్దె ఇల్లు గణనీయంగా ఖాళీ అవుతున్నాయని వాటిలో ఎవరూ లేక అవి ఆగమైపోతున్నావని యాజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అన్ని పట్టణ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఉమ్మడి కుటుంబం అంటే ఊర్లు వేరుగా జీవించిన, కుటుంబంలోని మనుషుల భావాలంతా ఒక్కటిగా ఉండేలాజీవించడం. రోజుల్లో ఉమ్మడి కుటుంబంలోని ఎవరైనా తప్పు చేసిన తెలియక చేశారనే భావనలో కలుపుకుపోయేవారు, కానీ నేడు అందుకు భిన్నంగా ఉంది. ఉమ్మడి కుటుంబాలకు ఎన్నడో మంగళం పలికింది ఈ సమాజం, ఉమ్మడి కుటుంబాలు ఒకప్పుడు ఉండేవట అని మనం అదొక అనాగరికముగా భావిస్తున్న సమాజంనేడు, చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని చెప్పుకుంటూ అమ్మానాన్నలను దూరం చేసుకున్న నేటి సమాజం ఒక పాతిక సంవత్సరాలు సాఫీగా నడిచిన కుటుంబాలు వారి ముందు తరాలకు ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం మూలంగా చిన్న కుటుంబం కాదు కదా సింగిల్ కుటుంబానికి దారి తీసింది నేడు, భార్యాభర్తలు వేరువేరుగా, తండ్రి కొడుకులు వేరువేరుగా జీవనానికి అలవాటు పడి కుటుంబ వ్యవస్థనే మంటలో కలిసిపోతుందని కళ్ళ ముందే కనబడుతుంది.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గడువు పై విస్తృత ప్రచారం నిర్వహించాలి

### – డిఏఓ తూము రవీందర్

**అగ్నిధార న్యూస్ మంథని :** నవంబర్ 6 లోపు గ్రాడ్యుయేట్స్ టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు గడువు అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు మరోసారి కొత్తగా తమ ఓటును నమోదు చేసుకోవాలని , గ్రాడ్యుయేట్ టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ రూపకల్పనపై డివిజనల్ పరిపాలన అధికారి తూము రవీందర్ బుధవారం సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం పట్టభద్రుల ఫోరం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1, 2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం 3 సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా, విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు నవంబర్ 1, 2024 కంటే మూడు సంవత్సరాల క్రితం 1, నవంబర్ 2021 నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులు అని తెలిపారు.అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు సంబంధిత సర్టిఫికెట్లను జతచేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్



కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లో మాన్యువల్ గా లేదా %జజుూ ఎవశ్రీుఖఅస్త్రుఖఅఖ.అఱఎ.ఱఅ% అనే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.నవంబర్ 23న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువుపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసిన ఉపాధ్యాయులు, అర్హులైన పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2025 లో భాగంగా నవంబర్ 9 ,10 తేదీలలో స్పెషల్ క్యాంపస్ డేస్ ఉన్నందున నూతన దరఖాస్తుకు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున అజీమ్ ఖాన్, 10 మండలాల తాసిల్దారులు, మంథని ఎన్నికల నాయబ్ తాసిల్దార్ రాంబాబు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన

### పాల్గొన్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన అవసరమని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాగ్వార్ పేర్కొన్నారు. బుధవారం వనపర్తి ఐ డి ఓ సి కార్యాలయంలో హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని పశు వైద్యులకు జంతు సంరక్షణ చట్టాలపై వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు, ఆటలలో రాణించాలి



### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** చదువులో,ఆటలలో రాణించి ఉన్నత స్థాయిలోకి చేరాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు.బుధవారం వనపర్తి మండలం చిట్యాలలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల స్కూల్ లో ఉమ్మడి జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ గురవయ్య గౌడ్, రాజు, ఉపాధ్యాయ సిబ్బంది, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీ పై కేసు నమోదు



### వనపర్తి జిల్లా తూనికలు,కొలతల శాఖ అధికారి సత్యనారాయణ

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో బుధవారం గ్యాస్ సిలిండర్ లు సప్లై చేసే ఆటో లో తూనికలు,కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటోలో బరువు తూచే యంత్రాలు లేనందున గ్యాస్ ఏజెన్సీ పై కేసు నమోదు చేసి రూ.3 వేలు జరిమానా విధించారు.సిలిండర్లు సప్లై చేసే వాహనాలలో తప్పనిసరిగా బరువు తూచే యంత్రాలు ఉండాలని,నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని వనపర్తి జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సత్యనారాయణ తెలిపారు.

# కేజీబీవీ పాఠశాలలో అధికారుల ఆకస్మిక పర్యటన



**అగ్ని ధార న్యూస్, ధర్మసాగర్:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను అధికారులు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామ%శీ%లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును జడ్పీ సీఈవో విద్యాలత, ఎంపీడీవో అనిల్ కుమార్ , పంచాయతీ సెక్రటరీ సురేష్ ఆకస్మికంగా పాఠశాలను సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాలలోని పిల్లలకు ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వంటగదిని, భోజనమును పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థుల యొక్క హెల్త్ కార్డులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల యొక్క పనులలో భాగంగా మంచినీటి సదుపాయాలను ఆర్వో ప్లాంటు పనులను పరిశీలించడం జరిగింది. పాఠశాల పరిశుభ్రతను , ఆవరణాన్ని పరిశీలించి బాగున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ సువర్ణ, ఉపాధ్యాయినులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో గురుకుల సెక్యూరిటీ గార్డ్ మృతి



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** పెద్దపల్లి జిల్లా హనుమంతుని పేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీమ్ ( 38 ) అనే దివ్యాంగుడు ఎన్టిపిసి బి టైపు గేటు వద్ద ట్రాపిక్ చూశికలు లేని రోడ్డుపై ఆగిఉన్న ట్రాక్టర్కు ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం మృతుడు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఔట్సోర్సింగ్ లో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్నారు. బుధవారం తన విధులు ముగించుకొని హనుమంతుని పేటలో ఉండే తన తల్లిని చూడడానికి తన యొక్క స్కూటీపై వెళ్తుండగా ఎన్ టి పి సి బి టైప్ గేట్ వద్దకు రాగానే టీఎస్ 22 టీ 7806 అనే నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ బహాబే సబర్ ఎలాంటి సూచికలు లేకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై ట్రాక్టర్ నీ ఆపడంతో, ఖలీల్ వెనక నుండి ట్రాక్టర్ నీ ఢీకొట్టగా మెడపై, చెవిపై, దవడ పై, ఛాతిపై తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానిక గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ 10 గంటల సమయంలో మృతి చెందారని తెలిపారు.. మృతుడికి భార్య ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు .మృతుడి భార్య ఫాహిమ ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ఐ కే సతీష్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు

# గుర్తింపు సంఘాల నాయకులకు శిక్షణ




**అగ్నిధారన్యూస్,(రామగుండం):** సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు సింగరేణి యాజమాన్యం, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్లో అక్టోబర్ 23 నుంచి 26 వరకుశిక్షణ తరగతులు బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ప్రారంభోపన్యాసం ఇవ్వగా, నాయకులు ఎల్.ప్రకాశ్, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కూసన వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.రాంచంద్రారెడ్డి, భాజీసైదా, కె.మల్లికార్జున్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఇట్టి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియా వారి మైనింగ్ డివిజన్ కు సంబంధించిన విధివిధానాలు, సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం తో ఎలా వ్యవహరించాలో తదితర అంశాల పై నాయకులకు తర్ఫీదు నిస్తారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కు చెందిన లెక్చరర్ లు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆటల పోటీలు ప్రారంభం



### ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :**శ్రీ కల్వకుర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 2024 – 25 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ మీట్ హట్టహసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎ డ్మ సత్యం హాజరై స్పోర్ట్స్ మీట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలలో శరీరక దృఢత్వం, మానసిక వికాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీలకు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19 జట్లు పాల్గొన్నాయని, గురువారం నుండి శనివారం వరకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ వెంకటరెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారి అలీ , ప్రిన్సిపల్ నాగమణి, బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, మాజీ ప్రిన్సిపల్ కేశవులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ లో ఘనంగా గ్యార్మీ పండుగ





### పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించిన సిపి.
### ఐకమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండగ.
### : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.

**అగ్నిధారన్యూస్,(పోలీస్ కమిషనరేట్ రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెడ్ క్వార్టర్స్ లో గ్యార్మీ పండుగ వేడుకలు కోలాహలంగా జరిగాయి. గ్యార్మీ పండుగను పురస్కరి ంచుకుని ముస్లిం సోదరులతో కలిసి పోలీస్ కమీషనర్ , పోలీస్ అధికారులు ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహిం చారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకో వాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ లోని మదర్స లో ఉండే పిల్లలకు సిపి బట్టలను అందచేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసీపీ ఏఆర్ సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్,మల్లేశం,శ్రీనివాస్,సంపత్, సిఐ లు,ఇన్స్పెక్టర్స్ ,వివిధ వింగ్స్ లోని ఎస్ఐ లు సిబ్బంది ,ఎఆర్ సిబ్బంది,స్పెసిఅపాల్ పార్టీ ,హెూం గార్డ్స్ , ముస్లిం మతపెద్దలు , సోదరులు పాల్గొనారు

# వేతనాలు పెంచేందుకు నిర్ణయం తీసుకోవాలి



**అగ్నిధారన్యూస్,( రామగుండం):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పై యాజమాన్యం తొందరగా నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) ఆర్జీ వన్ బ్రాంచి అద్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ వన్ సెక్టార్ వన్ పరిధిలోని ఇ, ఎఫ్ జోన్ లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ను కలిసి అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటియుసి చేసిన కృషి వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా ఐదు వేల రూపాయలు ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందని, పర్మినెంట్ కార్మికుల వేతనాలకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించడానికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని తీసుకున్న నిర్ణయం పట్ల సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణమే కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే కాలంలో సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు సుధాకర్ రెడ్డి, మంగ , సుజాత , సుశీల, మదు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# "మెగా రక్త దాన శిబిరం"



### రక్తదానం మహాదనం, రక్తదానంపై అపోహలు వద్దు
### నేడు మొత్తం 100 యూనిట్ల రక్త సేకరణ
### పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

**అగ్నిధార న్యూస్,( రామగుండం) :**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో లో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై రిబ్బన్ కట్ చేసి క్యాంప్ ని ప్రారంభించారు.అనంతరం సిపి మాట్లాడుతూ...అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే నేడు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయముగా రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు.అనంతరం రక్తదానం చెసిన వారికి ప్రశంస పత్రలను అందించి సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.బాస్కర్ మంచిర్యాల ఏసిపి ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, లక్సెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,రెడ్ క్రాస్ అసోసియేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సెక్రటరీ మహేందర్,సబ్ డివిజన్ ఎస్సైలు, పోలీస్ సిబంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



### ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోత్ చందు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే చందు ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చందు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి చందు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ,డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ ఉపసర్పంచ శ్రీను నాయక్, మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్, బీమాన్ నాయక్ ,నాయకులు గోపియ్య, కిషన్ నాయక్, మోతిలాల్ , సక్రు, పాండు నాయక్ ,శంకర్ నాయక్, రాజు, హరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం అంతారం గ్రామనికి చెందిన ఎర్రోళ్ల ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ, మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి పట్ల సానుభూతి తెలుపుతూ 3000/- రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలో గెలుపు ఓటములు సహజం

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య.

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో విజయ దశమి సందర్భంగా నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 65 జట్లు పాల్గొన్నాయి ఫైనల్ మ్యాచ్ లో రాయికోడ్ ఆర్ 11 జట్టు రేగోడ్ జట్టు పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించి నగదు 44,444రూపాయలతో ట్రోపి ని కైవసము చేసుకోవడం జరిగింది.రన్నర్ గా నిలిచిన రేగోడ్ జట్టు కు 33,333రూపాయలు తో పాటు ట్రోపి ని గెలుచుకోవడం జరిగింది.ఈ బహుమతులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలేదొడ్డి యేసయ్య, మాజీ వరం ఉపాధ్యక్షుడు తుక్కారం కాంగ్రెస్ యువనాయకులు రాజు గౌడ్,మాక్సూద్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.అనంతరం యేసయ్య మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని చెప్పడం జరిగింది రాయికోడ్ మండలం మైనార్టీ యువ నాయకుడు మక్సుద్ చేతుల మీద కప్పులను అందించడం జరిగింది ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి అన్నదానము,ఆర్థికంగా సహాయం అందించినందుకు క్రికెట్ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు, అలాగే మక్సుద్ మాట్లాడుతూ... మండల కేంద్రములో ఆరోగ్య శాఖ మంత్రి యొక్క సహకారం తో క్రికెట్ మైదానం తేవడాని కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం పోలీస్ కృష్ణ రాయికోడ్ వివిధ వార్డ్ మెంబర్లు యువజన సంఘాల జిల్లా ఉప అధ్యక్షులు ఇందూరు కృష్ణ. సంగమేష్ రవి ,రాజు కుమార్ అల్లాపూర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి కి పరామర్శ



### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి హాస్పిటల్ కు చేరుకొని బాధితుని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేందర్ రెడ్డి, శ్రీదర్ రెడ్డి ,తది తరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలసిన పూసల సంఘం నాయకులు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పూసల సంఘం నాయకులు బీసీ భవనం నిర్మాణము కోరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని వారి నివాసంలో కలవడంతో అందుకు ఎమ్మెల్యే స్పందించి, ఆ భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్య, శెట్టి పల్లి సత్యం, సంఘం పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన త్రాగునీటిని అందించాలి



**అగ్నిధారన్యూస్ (ఆమనగల్లు):** త్రాగునీరు కలుషితం కాకుండా పరిశుభ్రమైన సుద్దనీటిని ప్రజలకు అందించాలని అమనగల్లు ఎంపీడీఓ కుసుమ మాధురి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైకెక్కి త్రాగునీటిని పరిశీలించడం జరిగింది. వారానికి 3 సార్లు ట్యాంక్ లను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ను సూచించారు. ఇంటి ముందు ఉన్న నల్లాలు ట్యాంకుల ముందు అపరిశుభ్రంగా ఉండకుండా చూసుకోవాలని కోరారు. మురికి నీరు నిల్వవుండటం వల్ల త్రాగునీరు కలుషితమైన ప్రజలు రోగాలబారిన పడతారని వాటి వద్ద పరిశుభ్రంగా వుండే విదంగా చూసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుశారం ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారులు. తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ వాగ్దేవి. కార్యదర్శి వెంకటయ్య. గ్రామస్తులు విజయ్ రాథోడ్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధికారులకు స్వాగతం పలికిన నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి నూతనంగా బాధ్యతలు తీసుకున్న (ఇన్చార్జి గా) పంచాయతీ కార్యదర్శి అలిసా మరియు విద్యుత్ శాఖ లైన్ మెన్ అధికారి మక్బూల్ కి స్వాగతం పలుకుతూ, సన్మానించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. వారితో పాటు 3 సంవత్సరాలుగా గ్రామానికీ సేవలందించి బదిలీపై వెళ్తున్న లైన్ మెన్ కృష్ణ కి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , రైతులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తది తరులు పాల్గొనడం జరిగింది.

# విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండలంలో ఇసుక దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. రాత్రి అయిందంటే చాలు ఇసుక ట్రాక్టర్లు రయ్ మంటూ దూసుకెళ్తున్నాయి. ధర్మాపూర్, అన్నా రెడ్డిపల్లి శివారులో నుండి ఇసుక వ్యాపారులు చీకటి పడిందంటే చాలు ఇసుక ట్రాక్టర్లతో చెలరేగి పోతున్నారు. విషయం రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంగళవారం రాత్రి మహమ్మదాబాద్ నుండి నంచర్ల గేటు వైపు రాత్రి వేళలో ఇసుక లోడుతో ట్రాక్టర్లు వెళ్తున్నవి ఈ విషయమై తహసీల్దార్ తిరుపతయ్యను వివరణ కోరగా మా దృష్టికి రాలేదని సిబ్బందితో రాత్రిపూట నిఘా పెడతామని అన్నారు. మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డిని వివరణ కోరగా ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేవని, అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# ఉపాధి హామీ సమీక్షలో కలెక్టర్ అసంతృప్తి

### ఉపాధి హామీ పథకం అమలుపై పటిష్టంగా చర్యలు చేపట్టాలి

### గతం కంటే వేజ్ రెట్ 20 శాతం పెంచాలి.

### 100 రోజుల పని దినాలు కల్పించిన కుటుంబాల సంఖ్య పెంచాలి.

### ప్రతి నర్సరీలో 12 వేల మొక్కలు పెంచాలి.

### ఉపాధి హామీ పనులు పురోగతి పై సమీక్ష.

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్ -22 :** మన జిల్లాలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న జాబ్ కార్డు కుటుంబాలు తక్కువగా నమోదు అవుతున్నాయని, ప్రస్తుత సంవత్సరం కేవలం 360 మాత్రమే జరిగాయని అన్నారు. మన పనితీరు చాలా తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో గత సంవత్సరం కంటే కనీసం 40 శాతం అధికంగా కుటుంబాలకు 100 రోజుల పని ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి కల్పించాలని, దానికి తగిన విధంగా పనులను గుర్తించి గ్రామ సభలను వెంటనే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మన గ్రామంలో సరాసరి వేజ్ 181 కంటే తక్కువ వచ్చే పనులు చేపట్టవద్దని కలెక్టర్ అన్నారు. గ్రామంలో 4,5 లొకేషన్లలో క్వాలిటీ పనులు జరగాలని, ఈ పనులు 100 రోజుల వరకు వండే విధంగా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం కంటే యావరేజ్ వెజ్ కనీసం 20 శాతం పెంచడం లక్ష్యంగా పని చేయాలని అన్నారు. జిల్లాలో జరిగే ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనుల అవకతవకల గురించి సోషల్ ఆడిట్ చేయాలని ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ సమస్య రాకుండా చూడాలని అన్నారు. భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ సంబంధించిన పనులు ఉపాధి హామీ కింద చేపట్టాలని అన్నారు. ప్రతి నర్సరీలో 12 వేల మొక్కలు పెంచాలని, ప్లాంటేషన్ సీజన్ సమయానికి కనీసం 80 శాతం ఎత్తయిన నాణ్యత గల మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గ్రామాలలో నూతన భవనాల నిర్మాణానికి జారీ చేస్తున్న అనుమతుల అనుగుణంగా నూతన మరుగుదొడ్డి (ఐ.హెచ్.హెచ్.ఎస్) నిర్మాణ ప్రతి పాదనలు వచ్చేలా చూడాలని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా పారిశుధ్య పనులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఎంపిపి, జడ్పీ దగ్గర కొంత ఫండ్ అందుబాటులో ఉందని, గ్రామాలలో ఏదైనా అత్యవసర పనులు ఉంటే వెంటనే ప్రతిపాదనలు మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జడ్పీ సీఈవో, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏ.పి.ఎం , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** ఎన్టీపీసీ లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం శ్రీకారం ఆద్వర్యం లో రామగుండం కి చెందిన నీరుపేద మహిళ సుమతి,కుటుంబం లో ఇద్దరు పిల్లులు, తను అనారోగ్యం తో బాధపడుతుంటే వారి పరిస్తూతులు తెలుసుకుని వారికి ప్రెసిడెంట్ కె. మంజు, లయన్ సోమారపులావణ్య అధ్వర్యంలో క్లబ్ తరపున 8000 రూ సుమతి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో లయన్స్ క్ల బ్ మెంబర్స్ సెక్రటరీ మంజు, వైస్ ప్రెసిడెంట్ , ఎస్.మంజు, వారిజ,సాయిలీల,లక్ష్మి,తదితర్లులు పాలుగోన్నారు.

# గాలి బీభత్సానికి నేలవాలిన వరి..

### దిగుబడి పై రైతుల ఆందోళన..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ గాలివాన బీభత్సవానికి మండల కేంద్రంతో పాటు పేరపల్లి, రొంపికుంట, సిద్దిపల్లె, నాగారం, జూలపల్లి, పెంచికల్ పేట్, గుండారం, గొల్లపల్లి గ్రామాల్లో గల చాలా చోట్ల పలువురి రైతులకు చెందిన వరి పైరు నేలవాలింది. వరి గొలుసులు వేసి పొట్ట దశకు చేరుకుంది. మరో 20 రోజుల్లో కోతలు కోసే సమయంలో వరి పంట నేల వాలడంతో రైతులు పంట దిగుబడి పై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కల్పించకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి పెట్టారు. ఈ అకాల వర్షం తో పెట్టుబడి అయినా వస్తుందా.. లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం...




**అగ్నిధారా న్యూస్, భీమారం మండలం, అక్టోబర్ 23:** అయ్యోద్య గ్రామానికి చెందిన పుష్ప అనే మహిళ ఆపరేషన్ నిమిత్తం O పాజిటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలుపగా బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న భీమారం మండల కేంద్రానికి చెందిన బక్కూరి ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ స్వయంగా హాస్పిటల్కు బుధవారం రోజున వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూఆపద సమయంలో రక్తదానం చేయడం వల్ల పేషెంట్ ఆరోగ్యం బాగవుతుందని, రక్తదానం చేసిన వారి ఆరోగ్యం కూడా బాగుంటుంది అని అన్నారు.బక్కురి నరేష్ ను పేషెంట్ బందువులు, హాస్పిటల్ సిబ్బంది పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్లు లాంటిది

**పార్టీ ఫిరాయింపులకు మొదటి నుండి వ్యతిరేకిస్తున్నా..**

**ప్రస్తుత పరిణామాలపైనే అసంతృప్తి...**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీ నా సొంత ఇళ్ళు లాంటిదని, కాంగ్రెస్ పార్టీ మీద నాకు ఎలాంటి కోపం లేదని ప్రస్తుత జరుగుతున్న పరిణామాలపైనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల క్రితం దారుణంగా హత్య గురైన జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూనేను మొదటి నుంచి పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకిస్తూ వస్తున్ననని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనా అనుభవం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని చెబుతూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే సస్పెండ్ చేయాలనిట్టంలో ఉందనిచట్టంలో ఉన్న కొన్ని లొసుగులను కొందరు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీతో ఉందనిఅలాంటప్పుడు ఇతర పార్టీల వాళ్లని చేర్చుకోవడం దేనికని ఆయన ప్రశ్నించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం మూలంగా ఆ నియోజకవర్గాల్లోని కరుడు గట్టిన కాంగ్రెస్ క్యాడర్ లో అయోమయం నెలకొందని దీంతో 10 ఏళ్ళు ప్రతిపక్షంలో ఆపార్టీ నాయకులతో పోరాటం చేసిన వారికి పార్టీ ఫిరాయింపుల వల్ల ఇబ్బందులు ఎదరవుతున్నాయని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

## అంబర్ పేటలో దారుణ హత్య

**హైదరాబాద్ :** అంబర్ పేట్‌లో దారుణం జరిగింది. వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవిని దారుణంగా హత్య చేశారు దుండగులు. వీరి కుమార్తెలు ఇద్దరూ అమెరికాలో స్థిర పడ్డారు. దీంతో వీళ్లు ఒంటిరిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇంట్లోకి చొరబడిన దుండగులు.. వాళ్లద్దరిని దారుణంగా నరికి చంపారు. ఈ ఘటన మూడు రోజుల క్రితం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా అంబర్ పేట్ సాయిబాబా నగర్‌లో హత్యకు గురైన వృద్ధ దంపతులు లింగా రెడ్డి, ఊర్మిళ దేవి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అంబర్ పేట్ సాయి బాబా నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు. కానీ ఇటీవల లింగారెడ్డి, ఊర్మిళా దేవిని పట్టపగలే అతి దారుణంగా చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రతి మనిషినీ.. ఈ జంట హత్య కలిచివేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే..లింగా రెడ్డికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోని అనేక చోట్ల 10 లక్షల సీసీ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగింది. బస్తీ, బస్తీకి సీసీ కెమరాలు పెట్టాం అన్నారు. అలాగే శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తమ హయాంలో పోలీసులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పని చెయ్యండని చెప్పామన్నారు. శాంతి భద్రతలు బాగుంటే రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయని కేటీఆర్ తెలిపారు. ఇప్పటి వరకూ లింగారెడ్డి, ఊర్మిళ జంట హత్య కేసును పోలీసులు చేదించలేకపోయారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డే అంటున్నారు. హోంశాఖ మంత్రిని నియమించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నా అని.. కేటీఆర్ అన్నారు.పోలీస్‌లను తమ మీద, అశోక్ నగర్‌లో చదువుకునే పిల్లలు మీద కాంగ్రెస్ నేతలు ఉసుగొల్పడం సరికాదన్నారు. సమర్ధవంతమైన పోలీసు అధికారులు చాలా మంది ఉన్నారు. వారికి ఫ్రీడమ్ ఇవ్వండి.. పని చేయమని చెప్పండన్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు అని ప్రజలు ఎదురు చూడవద్దన్నారు. హైదరాబాద్‌లో నివసించే ఎవరికైనా ఇబ్బంది కలిగితే తమకు చెప్పుకోవచ్చన్నారు. .

## ముత్యాలమ్మ ఆలయం పున: ప్రతిష్ట

**హైదరాబాద్ :** తెలంగాణ గంగా జమునా సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, వ్యక్తులు ఎవరూ దేవాలయాలపై రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. దైవాన్ని మతాల ప్రాతిపదన విభజింవద్దని హితవు పలికారు.చారిత్రకమైన హైదరాబాద్ నగరం మత సామరస్యతకు, సర్వమతాల సంరక్షణకు ఆలవాలంగా ఉండి, గంగా జమునా తెహజీబ్‌ను కాపాడుకుంటూ వస్తుందని తెలిపారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నదని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే నిందితున్ని అరెస్టు చేశామని గుర్తు చేశారు. నిందితునికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సర్కారు చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనలో కొంతమంది అల్లరి మూకలు చేరి, మత సామరస్యతకు భంగం కలిగేలా చేస్తున్నారన్నారు సురేఖ. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదని సూచించారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు చేపట్టిందని వివరించారు. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్టు తెలిపారు. నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. మిగతా పార్టీల మాదిరి తాము గుడులపై, ప్రజల నమ్మకాలపై రాజకీయాలు చేయదలుచుకోలేదని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించాలని ఆదేశించినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు.

## హైకమాండ్ ఆదేశాలతో పార్టీలో చేర్చుకున్నాం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎమ్మెల్యేల చేరికలకు తమ పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పారు. ఇక జగిత్యాల కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడామని పేర్కొన్నారు.ఘటనపై విచారణ జరుగుతోం దని, అన్ని విషయాలు త్వరలోనే వెల్లడవుతాయన్నారు. ఈ మేరకు ఘటన జరిగిన వెంట నే తాను జీవన్‌రెడ్డితో మాట్లాడానని, ఆయన ఆవేదనతో మాట్లాడుతున్నారని మహేష్ గౌడ్ వివరించారు. మరోవైపు కొత్తగా వచ్చిన నాయకులు, పాత నాయకులతో కలిసిపో వాలని ఆయన సూచించారు.

# అనుమతులు లేని నిర్మాణాలు జరగొద్దు






**గ్రామ పరిపాలన పటిష్టంగా నిర్వహించాలి.**

**అనుమతి లేని నిర్మాణాలు జరగకుండ చూడాలి.**

**బసంత్ నగర్ గ్రామంలో కేశోరాం,**

**పన్నూరు గ్రామంలో సింగరేణి ద్వారా వీధి దీపాల ఏర్పాటు.**

**అక్టోబర్ నెలాఖరు నాటికి 80 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలి.**

**మేజర్ గ్రామపంచాయతీల పై సమీక్ష.**

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్ -23:**జిల్లాలోని గ్రామాలలో పరిపాలన పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 3000 పైచిలుకు జనాభా గల 17 గ్రామ పంచాయతీల పాలన పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి పెండింగ్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని, బకాయిల చెల్లింపు,తరువాత ఉన్న నిధులు వినియోగిస్తూ గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ప్రత్యేక అధికారుల ద్వారా మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ నిరంతరాయంగా కొనసాగాలని, ప్రతి రోజు ఇంటి నుంచి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు, సెగ్రిగేషన్ షెడ్ వినియోగం పక్కాగా జరగాలని అన్నారు.గ్రామాలలో ఎటువంటి సమస్య ఎదురైన వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.గ్రామాలలో ఎక్కడా అనుమతులు లేని నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా 3వ విద్యుత్ వైర్లు ఉన్న పక్షంలో వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సి. ఎస్.ఆర్ .క్రింద బసంత్ నగర్ గ్రామంలో కేశోరాం సిమెంట్, పన్నూరు గ్రామంలో సింగరేణి సంస్థ వీధి దీపాలు, పారిశుధ్య బాధ్యత తీసుకునేలా గ్రామ పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ నెలాఖరు నాటికి గ్రామాలలో 80 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి.ఎల్.పి. ఓ .లు, ఎం.పి. డి.ఓ.లు, ఎం.పి. ఓ.లు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ నిర్వహణకు పక్కా చర్యలు






**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సర్వే**

**సమగ్ర కులాల స్థితిగతుల సర్వే పై ప్రజాభిప్రాయ సేకరణ**

**ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**

**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్ -23:** సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా చేపట్టిన ప్రజాభిప్రాయ కార్యక్రమాల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బుధవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర కులాల స్థితిగతుల సర్వే పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమగ్ర కులాల సామాజిక ,ఆర్థిక , రాజకీయ విశ్లేషణ జరపాలని ఉద్దేశంతో ప్రభుత్వం సమగ్ర కులాల సర్వే చేపట్టిందని అన్నారు. కులగణన కేంద్రం పరిధిలో ఉందని తెలిపారు. బీసీ లే కాకుండా మైనారిటీ, ఎస్సి, ఎస్టి మొదలగు అన్ని కులాల సమగ్ర వివరాలు సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు.

ఉమ్మడి జిల్లాల వారీగా కమిషన్ పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం కమిషన్ పర్యటన సంబంధించిన వివరాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలని , కమిషన్ పర్యటించే ప్రాంతం, ప్రజాభిప్రాయ సేకరణ ఎక్కడ జరుగుతుందనే వివరాలు, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఏ జిల్లా ప్రజలు ఏ సమయంలో రావాలి షెడ్యూల్ నిర్ధారించి ఆ వివరాలు ప్రింట్ %ఉ% ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయానికి అనేక వర్గాలు వచ్చి తమ అభిప్రాయాలను అందిస్తున్నారని, అదేవిధంగా జిల్లాల్లో ఏ కులం, వర్గాల వారి ఆర్థిక సామాజిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అనుభవాల ప్రకారం ఒక నివేదికను కమిషన్ కు అందించాలని అన్నారు. సంచార జాతులు నివసించే ప్రాంతాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ వివరణ పై జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా సమాచారం అందించాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్టేజి పై కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిసెంబర్ 9 లోపు సంపూర్ణ సమాచారం సేకరించాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు సంబంధించి నవంబర్ 1న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నుంచి అన్ని కుల సంఘాలు, వర్గాల ప్రజలు , సంచార జాతుల వారు హాజరయ్యే విధంగా విస్తృతంగా ప్రచారం కల్పిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ

**నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలు సీజ్ చేస్తాం**

**నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలకు జరిమానా.**

**తనిఖీల్లో పాల్గొన్న ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్.**





**అగ్నిధారన్యూస్( పెద్దపల్లి )** పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం రోజు సాయంత్రం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, అయ్యప్ప టెంపుల్ సమీపంలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలను రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మార్గంలో ఎదురెదురుగా వాహనాలను నడుపుతున్న వారిని గుర్తించి జరిమానా విధించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై వాహనాలను గుర్తించారు. ద్విచక్ర వాహనాలు త్రీ వీలర్స్ కు జరిమానా విధించారు. టిప్పర్లను నిలుపుదల చేసి కాగితాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ... వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా, రాంగ్ రూట్లో ఎదురుగా వాహనాలు నడుపొద్దని సూచించారు.ప్రతి ఒక్క వాహనదారుడు ఆర్టిఏ అప్రూవల్ నెంబర్ ప్లేట్ ధరించాలని ఉన్నారు. చాలా మంది వాహనదారులు నెంబర్ ప్లేట్ పై స్టికర్ అతికించడం నెంబర్ ప్లేట్ వంచడం, విరగొట్టడం, చేత వాహనాలు ప్రమాదాలు జరిగినప్పుడు నేరాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్న దృశ్య కచ్చితంగా వాహనదారులు నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్లు కనపడకుండా ప్రయత్నం చేసే వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా దురుద్దేశంతో ఈ పనులు చేసిన వారిపై చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, చేయవద్దని హెచ్చరించారు. హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అనుమానిత వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో ( డ్రంక్ అండ్ డ్రైవ్ ) పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది మహేందర్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com